

అదాలత్‌లో వినియోగదారుల ఫిర్యాదులను పరిశీలిస్తున్న అధికారులు

## విద్యుత్ బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలి

కెరమెరి, అక్టోబర్ 7: విద్యుత్ బిల్లులు పెండింగ్‌లో ఉంచకుండా ప్రతి నెల చెల్లించేలా చూడాలని విద్యుత్ శాఖ ఏఏవో తుకారాం, ఏడీఈ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ అదాలత్ నిర్వహించారు. కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాలకు చెందిన 31మంది విద్యుత్ వినియోగదారులు బిల్లుల సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నెలనెలా బిల్లులు చెల్లిస్తే ఎలాంటి సమస్యలు ఉత్పనం కావని, బిల్లులు పెండింగ్‌లో పెట్టడం వల్లే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ఏఈలు ఎం.శ్రీనివాస్, ఎండీ. సాధిక్ మియా, ఆదర్శ్, సబ్ ఇంజినీర్లు రమేశ్, సాయికిరణ్, సాయికృష్ణ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి సామాజిక తనిఖీ

సిర్పూర్(యు) అక్టోబర్ 7: రెండు సంవత్సరాలుగా చేపట్టిన ఉపాధి హామీ పనులపై ఆదివారం నుంచి సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవోమధుసూధన్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది,డీఆర్‌పీ, పంచాయతీ కార్యదర్శులతో,సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లో సుమారు 5.5 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలపై సామాజిక తనిఖీ నిర్వహిస్తునట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సహకరించి పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఈ సమవేశంలో ఎస్ఆర్‌పీ జీవన్, డీఆర్డీఏ ఏపీవో చంద్రయ్య,ఏపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు,డీఆర్పీలు,ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

వాంకిడి,అక్టోబర్ 07: వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను రికవరీ చేసి, శుక్రవారం రాత్రి బాధితుడికి ఎస్ఐ సాగర్ అందజేశారు. చిత్తురు జిల్లా మల్లేల గ్రామానికి చెందిన మరెడ్డి హరినాథ్ మొబైల్ ఫోన్ వారం క్రితం వాంకిడి ఆర్టీవో చెక్ పోస్ట్ సమీపంలో పోగొట్టుకున్నాడు. బాధితుడు వాంకిడి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై సాగర్ సూచనలతో వారు బాధితుడి సెల్‌ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేశారు. దీంతో పోలీసులు సులభంగా సెల్ ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితుడు పోగొట్టుకున్న ఫోన్‌ను స్వాధీనపరుచుకున్నారు.అనంతరం బాధితుడికి శుక్రవారం రాత్రి మొబైల్ ఫోన్‌ను అప్పగించినట్లు వాంకిడి ఎస్సై సాగర్ తెలిపారు.బాధితుడు ఎస్సై సాగర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

పెంచికల్‌పేట్, అక్టోబర్ 7: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి అన్నారు. మండలంలోని లోడుపల్లి,ఎల్కపల్లి,ఎల్లూర్, పెంచికల్ పేట్ గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ, ఆరె సంక్షేమ సంఘం భవనానికి ప్రహరీ నిర్మాణానికి శనివారం మండల నాయకులు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజన్న సర్పంచులు జాజిమొగ్గ శ్రీనివాస్, దుర్గం రా జన్న, మధునయ్య, కమల,కో ఆప్షన్ సభ్యులు సాజిత్ నాయకులు వెంకటచలం, శ్రీనివాస్,రాజన్న, వెంకటి తదితరులు పాల్గొన్నారు

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- జిల్లా సెక్టోరియల్ అధికారి భరత్ కుమార్

తిర్యాని, అక్టోబర్ 7: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ముడిపడి ఉందని కొమురం భీం జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి భరత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఆశ్రమ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి పలు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టోరియల్ అధికారి హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఆకాంక్షిత జిల్లాలోని ఆకాంక్షిత మండలం అయిన తిర్యాణిలో ఈ నెల 3 నుంచిఅక్టోబర్ 9 వరకు సంకల్ప్ సప్తాహ వారోత్సవాలను నిర్వహించామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం శిక్షా ఏక్ సంకల్ప అనే అంశంపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు నాలుగు ఉప అంశాల కింద మండల స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సోమవారం బహుమతులతో పాటు సర్టిఫికెట్ లను ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ రాము, జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేకు, ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు,ఎంఆర్పీ సిబ్బంది పాల్గొన్నారు .

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు
- ఆయా గ్రామాల్లో చీరెలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు



కాగజ్‌నగర్: యువతకు క్రీడా సామగ్రిని అందజేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్, అక్టోబర్ 7: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యువత, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పేర్కొన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని దుర్గానగర్ గ్రామపంచాయతీలోని విలేజ్ నంబర్–5లో యువతకు క్రీడా సామగ్రి, మహిళలకు బతుకమ్మ చీరెలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం క్రీడా సామగ్రి అందజే స్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, అక్టోబర్ 7 : తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలుగింటి ఆడబిడ్డలకు అందజేస్తున్న బతుకమ్మ చీరెలను శనివారం ఎంపీపీ డుబ్బుల నానయ్య అందజేశారు. ఈ సందర్భంగా మండలం లోని బాబాపూర్, లంబడిహెట్టి, రణవెల్లి, గంగాపూర్, కోర్సిని, బూరెపల్లి గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డలకు ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరెలను మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకయ్య, ఎంపీటీసీ ధన్‌రాజ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



లంబడిహెట్టిలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ డబ్బుల నానయ్య, అధికారులు

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ



ఎమ్మెల్యే కోనప్పకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాగజ్‌నగర్, అక్టోబర్ 7: ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, అభిమానులు శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచే నాయకులు ఆయన నివాసానికి చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు సిద్దిఖ్, నాయకులు రాజేశ్వర్, పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

- బెజ్జూర్, అక్టోబర్ 7: సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండల బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే నివాసంలో కోనేరు కోనప్పను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిడం సకారాం, సింగిల్ విండో చైర్మన్ కుర్సింగ ఓంప్రకాశ్, మాజీ చైర్మన్ డోకె వెంకన్న, కో–ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, నాయకులు శ్రీహరి, ఆలం అనిల్, ఎలాది చంద్రశేఖర్ పాల్గొన్నారు.

- పెంచికల్ పేట్, అక్టోబర్7: ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సముద్రాల సరిత,సర్పంచులు శ్రీనివాస్, రాజన్న ,ఎంపీటీసీ రాజన్న కోఆప్షన్ సాజీద్, నాయకులు తిరుపతి వెంకటచలం రాజన్న తదితరులు పాల్గొన్నారు..

# సమస్యలపై నిర్భయంగా సంప్రదించాలి

- ఎస్పీ కే సురేశ్ కుమార్...

ఆసిఫాబాద్ టౌన్,అక్టోబర్ 7: జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని ఎస్పీ కే.సురేశ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని ఎవరు బయపడవద్దని చెప్పారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు నిత్యం ర్యాగింగ్, ఈవ్‌టిజింగ్, పోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై జిల్లాలో అవగాహన కల్పిస్తున్నామన్నా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు షీటీంకు 28 ఫిర్యాదులు రాగ అందులో 8 ఎఫ్ఐఆర్‌లు, 11 కౌన్సెలింగ్, ఒక్క పెటి కేసు నమోదు చేశామని చెప్పారు. అలాగే ఈ నెలలో ఇప్పటికే 59 హాట్ స్పాట్స్ విజిట్ చేస్తూ,17 అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థినులకు అవగాహన కల్పించామని చెప్పారు. చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందని వెల్లండించారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 87126 70564, లేదా 100కు సమాచారం అందించాలని, వా రి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్పీ కే సురేశ్ కుమార్

## మారుమూల ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన



చాల్‌బాడిలో కోరంగే గోవింద్‌రావ్‌తో మాట్లాడుతున్న ఎస్పీ సురేశ్ కుమార్

కెరమెరి, అక్టోబర్ 7: మండలంలోని మారుమూల ప్రాంతాలైన చాల్‌బాడి, పరందోలి గ్రామాల్లో శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేశ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా చాల్‌బాడి గ్రామాని సందర్శించి కోరంగే గోవిందరావుని కలిసి అతని బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబానికి నెలకి సరిపడా నిత్యావసర సరుకులు, పండ్లు, అనారోగ్యానికి సంబంధించిన మందులు అందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచితులకు ఎలాంటి సహాయం చేయవద్దన్నారు. రానున్న ఎన్నికల సందర్భంగా చాల్‌బాడితో పాటు సరిహద్దు గ్రామమైన పరందోలి గ్రామాని సందర్శించారు. అత్యంత మారుమూల ప్రాంతాలు పర్యటించి అక్కడున్న ప్రస్తుత పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఆసిఫాబాద్ డీఎస్పీ వెంకటరమణ, వాంకిడి సీఐ బీ.శ్రీనివాస్, కెరమెరి ఎస్ఐ గుంపుల విజయ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫులాజీ బాబా ధ్యానభూమికి రూ.2 కోట్లు మంజురు



ఎమ్మెల్యే ఆత్రం సక్కును సన్మానిస్తున్న ఫులాజీ బాబా కమిటీ సభ్యులు

జైనూర్, అక్టోబర్ 7:మండలంలోని పాట్నాపూర్ శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు ఫులాజీ బాబా సిద్ధేశ్వర సంస్థాన్ ఆలయ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు 2 కోట్లు మంజూరు చేసినందుకు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్రం సక్కు మాట్లాడుతూ జిల్లాలోనే ధ్యాన మందిరం ప్రశాంతత వాతావరణం పాట్నాపూర్ అని అన్నారు. రాబోయే రోజులలో ఆల యా నికి మరిన్ని నిధులు కేటాయించి భక్తుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర సంస్థ అధ్యక్షుడు కేశవ్ ఇంగ్లే,సుభాష్ డుక్రె, ఆత్రం భగవంత్‌రావ్, శంకర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత

జైనూర్, అక్టోబర్ 7:మండల కేంద్రానికి సమీపంలో శనివారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని మండల తహసీల్దార్ సమీర్ అహ్మద్ ఆర్ఐ.వాగ్మారె సుధాకర్ పట్టుకున్నారు. అనంతరం ఇసుక లారీని జైనూర్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.